


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

గురువారం 11 జూన్ 2026 పేజీలు : 9




### మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై జరుగుతున్న

# దాడి

**మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల ఆర్ సి జూన్ 10 (విజన్ ఆంధ్ర )

మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా 6 దాఖలు చేసిన మీనాక్షి నటరాజన్ గారి నామినేషన్ను తి ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా మాజీ మున్సిపల్ చైర్మన్ అ లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి ధర నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మీనాక్షి నటరాజన్ గారిపై ఎలాంటి

### బీజేవైఎం రాష్ట్ర నేత ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందిన

## జెన్ జెడ్ పాటని రిలీజ్ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో)జూన్ 10

.భారత ప్రధాని నరేంద్రమోడి నేటితో 12 ఏళ్ల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మోదిపై రూపొందించిన మాస్ జెన్ జెడ్ ర్యాప్ సాంగ్ ని బుధవారం రోజున కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ చేతుల మీదుగా పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశం కోసం,నేటి యువత కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ప్రపంచనేత మోదిపై చేసిన పాట బాగుందని కొనియాడారు.మోదీ యువతకోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను బీజేవైఎం ఆధ్వర్యంలో వారికి చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ,డిప్యూటీ మేయర్ సునీల్ రావు , బిజెపి రాష్ట్ర ,జిల్లా నేతలు , కార్పోరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు





2

## కార్యకర్తలే బలం

విజన్ ఆంధ్ర
VISION ANDHRA TELUGU DAILY



# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చెరికలు

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



విజన్ ఆంధ్ర, హుజురాబాద్, (జూన్ 10)
హుజురాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చెరికలు జరిగాయి.ప్రజానాయకులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం పై వ్యక్తం చేసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వం, బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాల పట్ల ఆకర్షితులై రాజపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాజపల్లి గ్రామ సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి, జూపాక సింగిల్ విండో చైర్మన్ అలుమల్ల శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య, వార్డు సభ్యులు ఈర్ల రాజు (బీజేపీ బూత్ అధ్యక్షుడు), ఈర్ల ప్రవీణ్, మునిగాల పోచయ్య, శనిగరపు సమ్మయ్య, నోముల కరుణాకర్, పత్తి శ్రీనివాస్ రెడ్డి, శనిగరపు రవి, కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షుడు ఎండి రమీజ్, రాజపల్లి సోషల్ మీడియా కాంగ్రెస్ ఇంచార్జ్ చెవుల సాయి కుమార్ తదితరులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి గ్రామ గ్రామాన విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీగా బీఆర్ఎస్ నిలుస్తోందని, హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత శక్తివంతంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే, వారి చేరికతో రాజపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని, గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు

**- యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్**

విజన్ ఆంధ్ర, హుజురాబాద్,( జూన్ 10)
రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు లేదని యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారాజ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మహానేత శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ లో ఉంటూ ఎన్నో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చరిత్ర నీదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నువ్వు చేసిన అరాచకాలను బయటపెట్టి కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నిజాయితీ గల నాయకుడిని విమర్శిస్తే ప్రజాక్షేత్రంలో తిరగనీయమని శ్రీధర్ బాబు ను విమర్శించే స్థాయి నీకు లేదని ఆయన హెచ్చరించారు. బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని శ్రీకాంత్ హెచ్చరించారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం



**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

విజన్ ఆంధ్ర, హుజురాబాద్,( జూన్ 10)
హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం, ా×= ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే దీూాల బాధ్యతలు, విధులపై స్పష్టత తీసుకురావడం లక్ష్యంగా సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అలాగే ా×= ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో దీూాలు చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల సవరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అదేవిధంగా, 2026 జూన్ 12న ఏం పి ఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ా×= ఓటరు నమోదు మరియు బి అల్ ఏ అవగాహన కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీష్ రావు ముఖ్యఅతిథిగాహాజరుకానున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేములవాడలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు



వేములవాడ, జూన్ 10 (విజన్ ఆంధ్ర )
ప్రజా సమస్యల పరిష్కారం, వార్డుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం వేములవాడ మున్సిపాలిటీలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11, 24 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై ప్రజలు చేసిన వినతులను శ్రద్ధగా విన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే వార్డు సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సూచనలు, సలహాలు అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు



## బదిలీపై వెళ్తున్న కేడీసీసీ ఉద్యోగులను సన్మానించిన ప్యాక్స్ చైర్మెన్ వేములవాడ పాలకవర్గం..

వేములవాడ జూన్ 10 (విజన్ ఆంధ్ర )
వేములవాడ పట్టణానికి చెందిన కరీంనగర్ డిసిసిబి బ్యాంక్ ఉద్యోగులు బదిలీపై వెళ్తుండగా వారిని బుధవారం ప్యాక్స్ చైర్మెన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఘనంగా శాలువతో సత్కరించి సన్మానించారు. వృత్తిలో బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని, ఉద్యోగం చేసినచోట ఎంతో బాధ్యత రాహిత్యంతో ఉండి తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి బదిలీపై వెళ్తున్న వారిని సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. బదిలీపై వెళ్తున్న బ్యాంకు స్టాఫ్ అరుణ్ కుమార్, ఝాన్సీ, శ్రీకాంత్ లకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు రాజయ్య, సంజీవరెడ్డి, కొండ శేఖర్, అమృత, సీఈఓ లక్ష్మణ్, మాజీ డైరెక్టర్లు గుడిసె సదానందం, రాచర్ల మహేందర్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ విజయ్ పవన్, ఉద్యోగులు సతీష్, శ్వేత, లావణ్య, అంజలి, విమల, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టులో ప్రత్యేక పూజలు చేసిన జూనియర్ ఎన్టీఆర్ తల్లి షాలిని, అత్తమ్మ నార్నే మల్లీశ్వరి



మల్యాల, జూన్ 10 (విజన్ ఆంధ్ర):
జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తల్లి షాలిని నందమూరి, అత్తమ్మ నార్నే మల్లీశ్వరి బుధవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్ష చేపట్టిన నార్నే మల్లీశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకోగా, దేవస్థాన అధికారులు మరియు అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి దేశ ప్రజల సుఖశాంతులు, కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తుల రద్దీ మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో అంజన్నను దర్శించుకున్న షాలిని, నార్నే మల్లీశ్వరి ఆలయానికి వచ్చిన భక్తుల దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు

### విలాసాగర్ చెరువులో

# అక్రమ మట్టి తవ్వకాలపై విమర్శలు

**అధికారుల పర్యవేక్షణ లేక అక్రమ తవ్వకాల జోరు**

బోయినపల్లి, జూన్ 10 (విజన్ ఆంధ్ర )
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని విలాసాగర్ చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయంటూ స్థానిక రైతులు, ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అనుమతులు పొందిన వాహనాల కంటే అధిక సంఖ్యలో లారీల ద్వారా మట్టి తరలింపులు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, చెరువులో మట్టి తవ్వకాల సమయంలో సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, ఆ మేరకు పర్యవేక్షణ కనిపించడం లేదని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్నారని



ఆరోపిస్తున్నారు. ఇక సొంత వ్యవసాయ అవసరాల కోసం చెరువు మట్టిని వినియోగించుకోవాలనుకునే రైతులకు అనేక నిబంధనలు వర్తింపజేస్తున్న అధికారులు, భారీ స్థాయిలో జరుగుతున్న మట్టి తరలింపుల విషయంలో మాత్రం చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీల రాకపోకల వల్ల గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని కూడా వారు చెబుతున్నారు. ఈ అంశంపై స్పందించిన సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, చెరువు మట్టి స్థానిక రైతాంగానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా అధికారులు వెంటనే దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే రైతుల తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రధాని మోదీ రికార్డు సందర్భంగా మల్యాలలో ప్రత్యేక పూజలు

మల్యాల, జూన్ 10 (విజన్ ఆంధ్ర):
ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రధానిగా సరికొత్త రికార్డు సాధించిన సందర్భంగా మల్యాల మండల బీజేపీ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శ్రీ మఠమాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కొల్లూరు గంగాధర్, రాచర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి పిల్లి రాజశేఖర్, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, జనగం రాములు, జవ్వాజి రాజ్‌కుమార్, రుత్త కిషన్, జిల్లాల రమేష్, శేర్ల పరుశురాం, నీలం రవి, పొన్నగంటి రవి, సంఘ శంకర్, గడ్డం చిన్న మల్లేశం మరియు తదితరులు పాల్గొన్నారు



### భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణకు

# అందరూ కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

రాజన్న సిరిసిల్ల, జూన్ 10 (విజన్ ఆంధ్ర బ్యూరో)
భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మహేష్ బి. గితే అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోవడం, పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు పెరగడం, వాహనాలు మరియు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. ఈ ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని, వర్షపాతం




అసమతుల్యత, అధిక ఉష్ణోగ్రతలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. పచ్చదనం తగ్గిపోవడమే అనేక పర్యావరణ సమస్యలకు ప్రధాన కారణమని, ప్రతి వ్యక్తి మొక్కలు నాటి వాటిని సంరక్షించడాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరిగితేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు రవి, మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY





## గుండ్ల చెరువు మత్తడి ఎత్తు తగ్గించి ప్రజలు, రైతులను వరద ముప్పు నుంచి కాపాడాలి

### - అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్, జూన్ 10 (విజన్ ఆంధ్ర)

హుజూరాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువు మత్తడి ఎత్తుగా ఉండటంతో ప్రతి వర్షాకాలంలో బ్యాక్‌వాటర్ ప్రభావం కారణంగా పట్టణంలోని పోచమ్మవాడతో పాటు పలు కాలనీలు నీట మునిగే పరిస్థితులు ఏర్పడు తున్నాయని, అలాగే చెరువు వెనుక భాగంలో ఉన్న సుమారు 100 మంది రైతుల వ్యవసాయ భూములు కూడా నీట మునిగి తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నాయని స్థానిక ప్రజలు, రైతులు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ రైతులు, కాలనీవాసులు ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇరిగేషన్ శాఖ ఙఙ, ఈఈ అధికారులను సంఘటన స్థలానికి పిలిపించి గుండ్ల చెరువును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, స్థానిక ప్రజల సమక్షంలో అధికారులకు వినతిపత్రం అందజేసి సమస్య తీవ్రతను వివరించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా గుండ్ల చెరువు మత్తడి ఎత్తును తగ్గించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. హుజూరాబాద్ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఏ సమస్యనైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు





## అవగాహనతో తగ్గుతున్న రోడ్డు ప్రమాదాలు..

### సిరిసిల్ల సబ్-డివిజన్‌లో 42 శాతం తగ్గుదల

రాజన్న సిరిసిల్ల, జూన్ 10 (విజన్ ఆంధ్ర బ్యూరో)

రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో పెరిగిన అవగాహన కారణంగా సిరిసిల్ల సబ్–డివిజన్ పరిధిలో గత రెండు నెలల్లో రోడ్డు ప్రమాదాలు 42 శాతం తగ్గినట్లు మహేష్ బి. గితే తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మరియు మత్తు పదార్థాల నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి బతుకమ్మ ఘాట్ వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఇల్లంతకుంట, వీర్నపల్లి మండలాల్లో గత రెండు నెలలుగా ఒక్క రోడ్డు ప్రమాదం కూడా నమోదు కాకపోవడం ప్రజల బాధ్యతాయుతమైన వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్డు భద్రతా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ల డ్రైవింగ్ వంటి కారణాల వల్లే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రమాదాలకు గురైన వాహనాలను ప్రదర్శిస్తూ వాటి వెనుక ఉన్న కారణాలను ప్రజలకు వివరించిన పోలీసులు, వాహనదారులు మరియు యువతకు హెల్మెట్లను పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని 'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25 వేల ప్రోత్సాహక నగదు అందిస్తోందని ఎస్పీ గుర్తుచేశారు. కార్యక్రమం ముగింపులో డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మోడీ దీర్ఘాయుష్షు కోసం ముస్తాబాద్‌లో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు

ముస్తాబాద్,జూన్10 (విజన్ ఆంధ్ర)

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రధానమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన నాయకుల జాబితాలో కొత్త మైలురాయిని అధిగమించిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మంగళఘాట్ హనుమాన్ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని, దేశాభివృద్ధి కోసం మరిన్ని సంస్కరణలు చేపట్టి ప్రజల సంక్షేమానికి కృషి చేసేలా శక్తి,



సామర్థ్యాలు ప్రసాదించాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, మోడీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశ ప్రగతి, అభివృద్ధి కోసం ఆయన మరింత ఉత్సాహంతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, జిల్లెల్ల మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మెరుగు అంజాగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కసోడి రమేష్, వరి వెంకటేష్, తన్నీరు ప్రభాకర్ రావు, మొర్రాయిపల్లె సర్పంచ్, మొంగని శ్రీనివాస్, మీసా స్వామి, చిట్టినేని శ్రీనివాస్ రావు, పప్పుల శ్రీకాంత్, యాదగిరి, కటకం మహేష్, ఆకాష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజల భాగస్వామ్యంతో పోతుగల్ గ్రామాభివృద్ధికి కార్యాచరణ

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో సమస్యలపై చర్చ

ముస్తాబాద్, జూన్ 8 (విజన్ ఆంధ్ర)
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం గ్రామసభను నిర్వహించారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, విద్య, వ్యవసాయం,తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులతో చర్చించారు.గ్రామ సభలో గ్రామ ప్రజలు తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కీలకమని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సమర్థ అమలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఎంపీడీవో లచ్చాలు, తహసీల్దార్ ఫారూక్, వ్యవసాయ అధికారి నవీన్, ఎంపీఓ అబ్దుల్ వాజిద్, ఏఈలు ఎం.డి. అజారుద్దీన్, భరత్, ప్రశాంత్, స్కూల్ హెడ్మాస్టర్ భూపతి పాల్గొన్నారు.అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సీఏలు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, యువత, గ్రామ పెద్దలు, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గ్రామ సభను విజయవంతం చేశారు.గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సభలో పిలుపునిచ్చారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలి

### - హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్



హుజురాబాద్, జూన్ 10, (విజన్ ఆంధ్ర)
హుజురాబాద్ పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ పట్టణ,మండల వార్డు అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఏర్పాటు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..పార్టీ బలోపేతం,సంస్థాగత విధానాలపై నాయకులతో చర్చ జరిపారు.భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదనీ,దానికి అనుగుణంగా ప్రతి నాయకుడు క్రింది స్థాయిలో కష్టపడాలని సూచించారు.బూత్ స్థాయిలో సర్ పై అవగాహన కార్యక్రమాన్ని త్వరలో నిర్వ హిస్తున్నామని, వార్డు,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే బాధ్యత తీసుకోవాలనీ కోరారు.రానున్న రోజుల్లో మరిన్ని నూతనపథకాలుప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు,పార్టీ అధికారప్రతినిధులు,పట్టణ,మండల అధ్యక్షులు, మహిళ అధ్యక్షురాల్లు, అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



మెట్ పల్లి జూన్ 10 (విజన్ ఆంధ్ర):
మెట్ పల్లి పట్టణం లో ఐ జేయు జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ ,వాజిద్ ల తండ్రి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం రోజు బీడీ కాలనీ లోని వారి నివాసంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పరామర్శించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు...
వారి వెంట కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్,వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల. మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్

వేములవాడ అర్బన్
( విజన్ ఆంధ్ర )



సంకెపల్లి గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వ ర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన పోచమ్మ ఎల్లమ్మ బోనాల మహోత్సవంలో గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పరశు రామ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.డప్పు వాయిద్యాల నడుమ భక్తుల ఉత్సాహభరిత పాల్గొనికతో బోనాల ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, శాలివాహన సంఘం సభ్యులు మరియు నిర్వాహకులను సర్పంచ్ అభినందించారు.అమ్మవారి కృపాకటాక్షాలతో సంకెపల్లి గ్రామం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందం నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



## ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి

జగిత్యాల ఆర్ సి జూన్ 10 (విజన్ ఆంధ్ర )
వర్షాకాలం లో ప్రజలు సీజనల్ వ్యాధులు,అంటువ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ అవసరం ఉంది. అన్నారు ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరుగుతాయి.మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ 1,2,8,9,14,15,16,17, 32,33,34,36,40,44,45,50 వార్డుల వార్డు సభ లో పాల్గొని అనంతరం ఆయా వార్డుల మహిళలకు మంజూరైన ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ కమిషనర్ సత్య ప్రణవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ , కౌన్సిలర్ లు చెట్టే గంగాధర్ దయల చంద్రకళ శంకర్ కోరే జయ వానరసి మల్లవ్వ తిరుమలయ్య,తోట హరీష్, బడుగు పద్మ రాజేందర్, పంబాల సుజాత రాము, యండి ఆయుబ్ ఖాన్,ఖాజా కమలోద్దీన్, దుమల రాజ్ కుమార్, బొల్లరపు స్వప్న గిరిధర్, అల్లల సరిత రమేష్ రావు,ఆవారీ పవిత్ర శివ, మానస, ములస్తం లావణ్య,ూవీజ వైస్ చైర్మన్ సయ్యద్ అఖిల్,జూఎెఎ సెక్రటరీ బండ శంకర్,సీనియర్ నాయకులు బాలే శంకర్, ఎఱ కరుణాకర్ ంఱ ,కౌన్సిలర్ లు,మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు వార్డు అధికారులు మున్సిపల్ అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

ముత్తారం,జూన్ 10(విజన్ ఆంధ్ర)



ముత్తారం మండల కేంద్రంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, మాజీ జెడ్పిటిసి జగన్ మోహన్ రావు,ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,యువ నాయకుడు శ్రీనుబాబు గురించి పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు.అడవి శ్రీరాంపూర్‌లో జరిగిన ఒక వ్యక్తిగత సంఘటనను రాజకీయ రంగు పులిమి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.వ్యక్తిగత కుటుంబ విషయాలను సామాజిక మాధ్యమాలు,యూట్యూబ్ ఛానళ్ల ద్వారా ప్రచారం చేయడం వల్ల బాధిత కుటుంబాలు మానసిక వేదనకు గురవుతాయని,ఇటువంటి అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని సూచించారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో గ్రామ పెద్దలు తీసుకున్న నిర్ణయాలను కూడా రాజకీయ కోణంలో చూడడం విచారకరమని అన్నారు.ప్రజా సమస్యలు,అభివృద్ధి అంశాలపై ప్రతిపక్ష నాయకులు మాట్లాడాలని,వ్యక్తిగత దూషణలు మరియు అసభ్య పదజాలానికి దూరంగా ఉండాలని సూచించారు.భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజాస్వామ్య పద్ధతుల్లో గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సెక్రెటరీ అంబటి చంద్రమౌళి, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు గాదం శీను,ఏంసి డైరెక్టర్ బుచ్చారావు, యూత్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,సర్పంచులు చొప్పరి సంపత్,అన్నపూర్ణ ఉపేందర్,గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై విమర్శలు మానుకోవాలి




## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం

జగిత్యాల,ఆర్ సి జూన్ 10 (విజన్ ఆంధ్ర )
మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు మంత్రి పదవిలో ఉండడాన్ని కొందరు రాజకీయ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, మాజీ మంత్రులు జీవన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్ చేస్తున్న వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం విమర్శించారు.జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పత్రికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్, ఎమ్మార్ పిఎస్ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాంలు మాట్లాడారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మంత్రి కావడం కొందరికి నచ్చడం లేదని, అందుకే అనవసర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను గురువుగా భావించే నాయకులు, కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలని, వ్యక్తిగత స్థాయికి దిగజారి విషపూరిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.మాదిగల సామాజిక, రాజకీయ సాధికారత కోసం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఆయనపై చేసే నిరాధార ఆరోపణలను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే ఉద్యమపరంగా తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేట్‌పల్లె లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, కౌన్సిలర్ దుమాల రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, బొల్లె అనిల్, సోషల్ మీడియా జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి నక్క సతీష్, ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి చిర్ర లక్ష్మణ్, నియోజకవర్గ కో–ఇన్‌చార్జి పొడేటి సునీల్, మారంపల్లి శంకర్, దాసరి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి

## మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల ఆర్ సి జూన్ 10 (విజన్ ఆంధ్ర )
మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మీనాక్షి నటరాజన్ గారి నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మీనాక్షి నటరాజన్ గారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అయినప్పటికీ రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులను వేధించడం భారతీయ జనతా పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు.ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ తన చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారుద

# మొర్రాయిపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



ముస్తాబాద్,జూన్10 (విజన్ ఆంధ్ర)
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామంలో అశ్విని హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణలో, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. అభినయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 30 మంది గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు.శిబిరంలో పాల్గొన్న రోగులకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, కంటి సంబంధిత సమస్యలను గుర్తించి తగిన వైద్య సూచనలు అందించారు.అవసరమైన వారికి తదుపరి చికిత్సల గురించి కూడా వైద్యులు వివరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మెంగని శ్రీనివాస్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకుని గ్రామ ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కాలానుగుణంగా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటి వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని ఆయన సూచించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి ఆరోగ్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారుద



# ఏక్ పెడ్ మా కే నామ్" పిలుపుతో బీజేపీ ఆధ్వర్యంలో మొక్కల నాటకం

ముస్తాబాద్,జూన్10 (విజన్ ఆంధ్ర)
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన "ఏక్ పెడ్ మా కే నామ్" పిలుపు మేరకు ముస్తాబాద్‌లోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు



# ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

కోనరావుపేట జూన్ 10 (విజన్ ఆంధ్ర):
ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని జై సేవాలాల్ భూక్య రెడ్డి తండా సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం జై సేవాలాల్ భూక్యరెడ్డి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం పాలకవర్గ సభ్యులు భూమి పూజ చేశారు. అనంతరం సర్పంచ్ నరేష్ నాయక్ మాట్లాడుతూ తండాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందిస్తూ ఆయన సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తున్నారని అన్నారు. గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తాండాలను గ్రామపంచాయతీలుగా చేసినప్పటికీ వాటిలో ఏ ఒక్క గ్రామపంచాయతీ భవనాన్ని మంజూరు చేయకపోవడం బిఆర్ఎస్ పాలన అభివృద్ధికి నిదర్శనం అన్నారు. శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో 20 లక్షల రూపాయలు భవన నిర్మాణానికి మంజూరు అయ్యాయని నరేష్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుకసత్యం ఉపసర్పంచ్ రాజు నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాషేటి నాగరాజు అజీమ్ పాషా పాలకవర్గం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

కమాన్ పూర్ జూన్ 10.(విజన్ ఆంధ్ర )

గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఎవరికి కూడా ఓటీపీలు చెప్పకూడదని స్పష్టం చేశారు. యువత పెడదారిన పడకుండా చెడు అలవాట్లు గంజాయి మద్యానికి బానిసలు కాకుండా ముందస్తు జాగ్రత్తలను తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి అమ్మితే సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోపియంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఉప సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్, గ్రామ కార్యదర్శి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్ల చెరువు మత్తడి తగ్గించాలి

**కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



హుజురాబాద్, జూన్ 10, (విజన్ ఆంధ్ర)

హుజురాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువు మత్తడి ఎత్తుగా ఉండటంతో ప్రతి వర్షాకాలంలో బ్యాక్ వాటర్ కారణంగా పట్టణంలోని పలు కాలనీలు నీట మునుగుతున్నాయని, అలాగే చెరువు వెనుక భాగంలో ఉన్న రైతుల వ్యవసాయ భూములు కూడా తీవ్రంగానష్టపోతున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గుండ్ల చెరువు మత్తడిని తగ్గించాలి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతులు మరియు స్థానిక ప్రజలు దీ=ా నాయకులతో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, గుండ్ల చెరువు మత్తడి ఎత్తుగా ఉండటం వల్ల ప్రతి ఏడాది వర్షాకాలంలో హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మవాడతో పాటు పలు కాలనీలు జలమయం అవుతున్నాయని, వందల రైతుల పంట భూములు నీట మునిగి రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి గుండ్ల చెరువు మత్తడిని తగ్గించాలి అని శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, రైతులు మరియు పట్టణ ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ అంశంపై నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

## దాతల సహకారం మరువలేనిది



కమాన్ పూర్ జూన్ 10.(విజన్ ఆంధ్ర )

అంబలి దాతల సహాయ సహకారాలు మరువలేనివని ఛత్రపతి యువసేన కమాన్ పూర్ మండల అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ అన్నారు. ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా వేసవిలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనికిగాను చాలామంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు మరియు అంబలిని అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు. అలాగే ప్రజలు ఆశీర్వదిస్తే మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని శేఖర్ తెలిపారు. చివరి రోజున లాట్కారి సాన్వి పుట్టినరోజు సందర్భంగా లాట్కారి గణేష్ అంబలి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ అంబలి కేంద్రంతో ఎందరికో ఇవే సాయిలు ఉపశమనం కలిగిందని మల్యాల శేఖర్ పేర్కొన్నారు. అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన వారి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగేపల్లి శ్రీనివాస్, నాయకులు గడప కృష్ణమూర్తి, గాండ్ల మోహన్, వెంగలి రాజయ్య, కోలేటి శివ, నగునూరి నరసయ్య, శివ శంకరయ్య, బెంగాలి రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు

# అమ్మితే కఠిన చర్యలు



ఓదెల జూన్ 10,(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఎరువుల, విత్తనాల దుకాణాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ డీలర్స్ రైతులకు అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అధిక ధరలకు అమ్మినట్లు ఐతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీలర్స్ రికార్డ్స్, స్టాక్,ధరల పట్టిక సరిగా నిర్వహించాలని సూచించారు.ప్రతి విత్తన నమూనాలు తీసి నాణ్యత ప్రమాణ పరీక్ష కొరకు విత్తన టెస్టింగ్ లాబొరేటరీస్ కు పంపించామన్నారు

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాలుపంచుకుందాం

**గ్రామ సర్పంచ్ బొంగుని సదయ్య గౌడ్**



కమాన్ పూర్ జూన్ 10.(విజన్ ఆంధ్ర )

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాలుపంచుకుందామని గ్రామ సర్పంచ్ బొంగుని సదయ్య గౌడ్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామ పంచాయితి ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజులు"కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, అదేవిధంగా గ్రామ సభలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు,గ్రామస్థాయి అధికారుల దృష్టికి గ్రామ సమస్యలను తీసుకొని పోయి పరిష్కరించవలసిందిగా తెలపడం జరిగింది, అదేవిధంగా మండలస్థాయి అధికారులు గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, సానుకూలంగా స్పందించిన అధికారులకు సర్పంచ్ గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది,,

## బీసీ హక్కుల సాధన అందరి ధ్యేయం

కమాన్ పూర్ జూన్ 10. (విజన్ ఆంధ్ర )

బీసీ హక్కుల సాధనకై బీసీలంతా సమైక్యంగా పోరాడాలి అని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, జాజుల శ్రీనివాస్ గౌడ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్యా మరియు ఉపాధి అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషి అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.జన్మదిన వేడుకలను కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందిస్తున్నామని నాయకులు తెలిపారు. రోగులకు పండ్లు పంపిణీ చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవడం జరిగిందన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తాటికొండ శంకర్, మచ్చగిరి రాము, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు , బొమ్మగాని అనిల్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాజ్‌కుమార్, జంగపల్లి అజయ్‌కుమార్, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపల్లి పెద్ద శ్రీనివాస్, యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్, బీజేపీ ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, వర్కాపురం మనోహర్, చిప్ప రాజ్‌కుమార్, గన్నవరం నరసయ్య, దయ్యాల సురేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



### అభివృద్ధి ప్రధాతను విమర్శిస్తే'

# పుట్ట'గతులు ఉండవు

కమాన్ పూర్ జూన్ 10. (విజన్ ఆంధ్ర )

మంథని అభివృద్ధి ప్రధాత మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే 'పుట్ట'గతులు ఉండవని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాండ్ల మోహన్ మాట్లాడుతూ ... నోరు ఉన్నదని ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు ఊరుకోరని మా అభివృద్ధి ప్రదాత అయిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నావని పేర్కొన్నారు. రామునికి తోడు లక్ష్మణునిగా ఉంటున్న శ్రీను బాబును సైతం నిష్టానుసారంగా దుర్భాషలాడితే ప్రజలు సహించరని పేర్కొన్నారు. నీ వ్యవహారం ఆకాశానికి ఉమ్మివేస్తే అది నీపై నీ మొఖం పైనే పడుతుందని అన్నారు. నీ ఘన చరిత్ర మంథని నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో తెల్సని వామన్ రావు హత్య, లో ఎవరి ప్రమేయం ఉందో ప్రజలకు అందరికీ తెలుసు అని అన్నారు. నాడు జీరో గా ఉన్న పుట్ట మధు నేడు ఆకాశాన్ని అంటే భవంతులు ఎక్కడివి అని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబుకు ఉన్న ఇమేజ్ను చూసి నీకు పిచ్చి పట్టిపోతుందని ప్రజలు అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు వెంటనే ఉంటారని పేర్కొన్నారు. బీసీ నినాదంతో బీసీలను రెచ్చగొడితే ఎవరు వినేస్థితిలో లేరని ఇప్పటికైనా పిచ్చి కూతలు మానే అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో మల్యాల తిరుపతి, గడప కృష్ణమూర్తి, శివ శంకరయ్య, నగునూరి నరసయ్య, దాసరి గట్టయ్య, మల్యాల మహేష్, వెంగలి రాజయ్య,ఇనగంటి ప్రభాకర్ రావు, కొత్తపల్లి సతీష్, చాట్ల గట్టయ్య, రొంపిగుంట రాములు తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ



జగిత్యాల ఆర్ సి (విజన్ ఆంధ్ర )

జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి, ప్రవీణ్ ప్రముఖ వ్యాపారవేత్త రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ తండ్రి మంచాల రామోశం మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ తెలిపారు.

# ఊరూరా ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు





మానకొండూరు జూన్ 10 విజన్ ఆంధ్ర

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూర ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బర్త్ డే కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

### మానకొండూర్ మండలంలో...

మానకొండూర్ మండల కేంద్రంలోనే కాకుండా కొండపలకల, గంగిపల్లి,వన్నారం, గట్టుదుద్దెనపల్లి,చెంజర్ల, నిజాయితీ గూడెం, పెద్దూరుపల్లి,ఖాదరగూడెం ,వన్నారం, రంగపేట, కెల్లేడు, మద్దికుంట, వేగురవెల్లి, ఊటూరు,పచ్చునూరు,వెల్ది, సదాశివపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేశారు.బాణసంచా కాల్చారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, గొల్లెన కుమార్, బుర్ర శ్రీధర్, రామడుగు హరీశ్, దూలం దేవేంద్ర, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, వరాలచారి, జేడి శ్యామ్, బుర్ర శ్రీకాంత్,కనకం కుమార్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఏఎంసీ,సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శంకరపట్నం మండలంలో...

శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కొత్తగట్టు టెంపుల్ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉప్పుగళ్ల మల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కె .చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తిమ్మాపూర్ మండలంలో...

తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి,తమ్మనవేణి రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గన్నేరువరం మండలంలో...

గన్నేరువరం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, బుర్ర తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచారు.

### బెజ్జంకి మండలంలో...

బెజ్జంకి మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పార్టీ నాయకులు బైరం సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇల్లంతకుంట మండలంలో...

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, మాతంగి అనిల్, బి.రమేశ్, ఆకుల వెంకన్న తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాలు బోనాల కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల ఇంచార్జ్ భోగ శ్రావణి



జగిత్యాల

జగిత్యాల పట్టణంలోని వాణినగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గంగమ్మ జాతర బోనాలు, పెగడపల్లి మండలం అయితిపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర పట్నాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ .



భోగ శ్రావణి ఈ కార్యక్రమంలో ఆముదరాజు,దూరిశెట్టి మమత,గదాసు రాజేందర్, పవన్ సింగ్,రవి తేజ, ఇట్యాల రాము, చిట్యాల రమేష్, నారపాక అశోక్, కశెట్టి తిరుపతి, బద్దెల గంగరాజు,భోగ నరేష్,దూరిశెట్టి రమణ గంగపుత్ర సంఘ సభ్యులు మహిళలు పాల్గొనడం

# గల్ఫ్ బాధితుల కోసం దుబాయ్ బయలుదేరిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మల్యాల, జూన్ 10 (విజన్ ఆంధ్ర):
దుబాయ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు గల్ఫ్ వలస కార్మికులు దుర్మరణం పాలవ్వడం పట్ల చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే స్పందించిన ఆయన, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. బాధిత కుటుంబాల విజ్ఞప్తి మేరకు, మృతదేహాలను వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం స్వయంగా దుబాయ్ బయలుదేరి వెళ్లారు.దుబాయ్‌లోని ఎమిరేట్స్ రోడ్డుపై ఆగి ఉన్న లారీని, వెనుక నుంచి వచ్చిన మినీ బస్సు బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో మొత్తం ఐదుగురు మరణించగా, వారిలో ముగ్గురు చొప్పదండి నియోజకవర్గం, జగిత్యాల ప్రాంతాలకు చెందిన వలస కూలీలు ఉన్నారు. మృతుల వివరాలు:సయ్యద్ సలీం (51) -- నమికొండ గ్రామం, కొడిమ్యాల మండలం.గొల్లపల్లి తిరుపతి (42) -- తక్కల్లపల్లి గ్రామం, మల్యాల మండలం.అబ్దుల్ రఫీక్ (37) -- గాజులపేట, మెట్‌పల్లి మండల కేంద్రం.ఈ ప్రమాదంలో చొప్పదండి నియోజకవర్గానికి చెందిన మరికొందరు కార్మికులు గాయపడగా, వారిని క్షేమంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.కాన్సులేట్ అధికారులతో సంప్రదింపులు – స్వయంగా దుబాయ్‌కు ఎమ్మెల్యే:మృతదేహాల తరలింపు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇప్పటికే దుబాయ్‌లోని భారతీయ కాన్సులేట్ జనరల్ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని కోరారు. బాధితుల కుటుంబాల్లో ధైర్యం నింపేందుకు, అక్కడి అధికారులతో స్వయంగా మాట్లాడి మృతదేహాలను త్వరగా అప్పగించేలా చూసేందుకు ఆయన దుబాయ్ పయనమయ్యారు.?తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. "ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఏ ఆపద వచ్చినా తెలంగాణ బిడ్డలను ఆదుకుంటాం. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వలస కార్మికుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం" అని హామీ ఇచ్చారు.

# దేశ చరిత్రలో మహిళా సాధికారతకు కొత్త దిశ

**- మంత్రి పొన్నం ప్రభాకర్**




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో).జూన్ 10:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 ం+హా=ఙజ బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు.అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు.మహిళలు ఆదా చేసుకున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని మంత్రి వివరించారు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపాయి కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాకు 16, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 12, పెద్దపల్లి జిల్లాకు 15, జగిత్యాల జిల్లాకు 18 బస్సులు కేటాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సుల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పేర్కొన్నారు.మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్దడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.